నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,22 డిసెంబర్ 2024

జగన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటిబాబు

జగ్గంపేట,మేజర్‌న్యూస్ : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు.గోకవరం రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును కట్‌చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని గెలిపించే బాధ్యత జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కృషిచేస్తామని జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు.

గతంలో ఆయన పరిపాలన లో బడుగు బలహీన వర్గాలు అందరికీ మేలు చేసిన ఏకైక వ్యక్తి వై ఎస్ జగన్ అని జగంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చారో ఆ వాగ్దానాలను అధికారులకు వచ్చిన తర్వాత నెరవేర్చడంలో కూటమి నాయకులు విఫలమయ్యారు అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన వైసీపీ ప్రభుత్వం గెలవడం ఖాయమని ఆయన తెలిపారు. వైసిపి నాయకులు బండారు రాజా , అప్పారావు కాపు , కంచె లక్ష్మణ దొర , మాజీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ జాన్ వెస్లీ , ఉయ్యూరు నాని , కాపవరపు సంజయ్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

- విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:
- వినియోగదారుల రక్షణకు పటిష్ట ప్రణాళిక అమలు
- జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : వ్యక్తుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం రూపొందించబడిందని, వినియోగ దారుడు కొన్న వస్తువు నాణ్యత నిర్దేశించబడిన శ్రేణి కంటే తక్కువగా ఉంటే, దానివలన కలిగే ఆర్థిక, ఇతర నష్టాలను ఆ వస్తువును తయారుచేసిన సంస్థ భరించాల్సి వుంటుందని ప్రతి ఒక్కరూ వినియోగ దారులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల లోని డా.బిఆర్ అంబెడ్కర్ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ మరియు డిసిపిసి ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వినియోగ దారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వినియోగదారుల చట్టాలు పై ప్రతీఒక్కరు అవగాహన కలిగివుండాలన్నారు. ఇతరులను చైతన్య పరిచేవిధంగా విద్యార్థులు ఉండాలని సూచించారు. అత్యుత్తమ కోచింగ్ పేరుతో అమాయక తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేసే కోచింగ్ సెంటర్ల ఆగడాలను అరికట్టి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కోచింగ్ సెంటర్లకు మార్గదర్శకాలు జారీచేసిందన్నారు. ఫీజులు, కోర్సు లకు సంబంధించి అబద్ధాలు చెప్పకూడదన్నారు. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు అనుచిత వ్యాపార విధానాలు అనుసరిస్తు తప్పుదోవ పట్టించే ఎలాంటి ప్రకటనలనూ ఇవ్వకూడదన్నారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిక్షించేందుకు 6 హక్కులు గల చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. భద్రత హక్కు, ఎంచుకునే హక్కు, సమాచార హక్కు, అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు, ఫిర్యాదుల పరిష్కారం హక్కు వినియోగదారుల ఎడ్యుకేషన్ హక్కు గా ఉన్నాయన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఉత్పత్తి పైన తప్పనిసహిగా ఐఎస్ఐ, ఐఎస్ఓ సర్టిఫైడ్ ఉండేవిధంగా చూడాలన్నారు. ఆహారం మరియు మెడిసిన్ విషయంలో గడువు తేదీ తప్పక చూసుకోవాలన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డిసిపిసి మరియు రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ వినియోగదారులు ఉచిత ఆఫర్ ఉందని కొనుగోలు సమయంలో నాణ్యత పరిమాణంలో రాజీ పడవద్దు అన్నారు. ఒకటి కొంటే మరొకటి ఉచితం పేరుతో కూడా ధరను పెంచి మోసం చేయడాన్ని వినియోగదారులు గమనించాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు ప్రతి ఒక్కరు డిజిటల్ పేమెంట్ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ఏడాది "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం" అనే తీమ్ ఇవ్వడం జరిగిందన్నారు.

వినియోదారుల రక్షణ అవగాహన చట్టంపై ముందుగా నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలయిన కళాశాల, పాఠశాలల విద్యార్థుల విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ముఖ్య అతిథులు చేతులమీదుగా అందించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కె వి ఎస్ ఎం ప్రసాద్, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బారాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ కే సునీల్ రాజు, డీసీపీసీ నెంబర్ ఎం సుష్మ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కె. రామచంద్రరావు, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ సబ్బం, వాణిజ్య పన్నుల అసిస్టెంట్ కమిషనర్ సత్య కుమార్, డీఈఓ కే వాసుదేవరావు, డివి ఈవో జె వి వి సుబ్రహ్మణ్యం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పీవీవిడి సాయికుమార్ తదితరులు ప్రసంగించగా, డిసిపిసి సభ్యులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు
- తహశీల్దార్ వెంకటలక్ష్మీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో కాండ్రకోట గ్రామంలో శనివారం గ్రామంలో నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ మాట్లాడుతూ రైతులు దస్తావేజులలోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్పు చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూములకు సంబంధించిన యదార్థ పరిస్థితులపై ప్రతీ రైతు సహకరించవలసి ఉంటుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతీరైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ టెంపుల్స్ ఇఓ సాయిప్రసాద్, మండల సర్వేయర్ సామోరు, వీఆర్వో సత్యనారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో 3 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కార్యాలయం తెలిపింది.

రూ. 71.50 వేలు మిగులు బడ్జెట్ ఆమోదం...
- మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన శనివారం ప్రశాంతంగా జరిగింది. దీనిలో రూ. 71,500 మిగులు బడ్జెట్ ను సమావేశం ఆమోధించింది. మండల పరిషత్ కార్యాలయంలో 2024 -25, 2025-26 బడ్జెట్ ను ఎంపీడీవో హిమామహేశ్వరి అధ్యక్షతన జరగగా కార్యాలయ ఏఓ సతీష్ బాబు బడ్జెట్ ఎజెండాను చదివి వివరించారు. రూ. 100 కోట్ల 91 లక్షల 23 వేల అంచనాతో బడ్జెట్ రూ.71 వేల 500 రూపాయల మిగులుతో బడ్జెట్ అంచనాలు తయారు చెయ్యగా దానిని సమావేశం ఆమోధించింది. కాగా బడ్జెట్ అంశాలపై ఎంపిపి సత్తిబాబు, ఎంపిడివో హిమమహేశ్వరి లు మాట్లాడి వివరించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని ఎంపిటీసీలు, సర్పంచి లు, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో జెడ్పిటీసి ఎలిశెట్టి అమృత నరేష్ హాజరు కాలేదు. కాకినాడ జిల్లా పరిషత్ సమావేశం శనివారం జరిగిన కారణంగా ఆమె ఆ సమావేశానికి హాజరయ్యారు. అయితే జెడ్పి సమావేశం జరుగుతున్న సమయంలోనే మండల బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించడం పట్ల కొన్ని విమర్శలు ఎదురయ్యాయి.

శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు
- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,02,180/-, అన్నదాన విరా ళాల ద్వారా రూ.47,065/-లు, కేశఖండన ద్వారా రూ.3,960/-, తులాభారం ద్వారా రూ.200/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.21,270/- మొత్తం రూ.1,74,675/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదప ండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి

కొత్తపేట, మేజర్ న్యూస్ : విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకుని వివిధ రంగాల్లో ప్రతిభను కనబరచాలని శ్రీ సిద్ధార్థ(గౌతమ్) పాఠశాల కరస్పాండెంట్ ఏ.వి.వి.సత్యనారాయణ అన్నారు.స్థానిక శ్రీ సిద్ధార్థ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గణిత సంబరాలను నిర్వహించి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ గణితం అంటే సమస్య కాదని,సాధన అనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకుని గణితంలోని మెళకువలను గ్రహించి ప్రతి విద్యార్థీ గణితంలో ఆసక్తి కనబరచాలని సూచించారు.ఈ సందర్భంగా విధ్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.నారాయణ రావు,గణిత ఉపాధ్యాయులు కె.నాగేంద్ర కుమార్,సి. హెచ్ ప్రసన్న,పలువురు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

కొత్తపేట, మేజర్ న్యూస్ : ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు అన్నారు.శనివారం స్థానిక సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు.అక్కడ పరిస్థితులను సదుపాయాలను తదితర విషయాలపై జైలు అధికారిని ఆరా తీశారు.ఖైదీలకు ఇచ్చే మెనూ సక్రమంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ వారి ఆరోగ్య,భోజనం,వసతులపై అడిగి తెలుసుకున్నారు.చట్ట వ్యతిరేక పనులు చేస్తూ జైలుపాలు కాకూడదన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ డి.జీవనాథం,అడ్వకేట్ బయ్యే ఆదినారాయణ, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో వైసిపి పార్టీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. రాజవొమ్మంగి, జడ్డంగి పి హెచ్ సి లలో ఈ సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో పుట్టినరోజువేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజుమాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట. బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చి సంక్షేమ పథకాలు మరి ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టి అమలు జరిపారన్నారు.ఈవీఎంలు తో మోసం జరిగింది తప్ప పేద ప్రజలు మాత్రం ఇప్పటికీ ఎప్పటికీజగన్మోహన్ రెడ్డికి అండగా తోడుగా ఉన్నారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో ఎన్ కుశరాజు. సర్పంచ్ కె మురళీకృష్ణ,ఎంపీటీసీ కె గంగాదుర్గ,ఎం సత్యవతి కనిగిరి దుర్గాప్రసాద్, సిహెచ్ శాంతి కుమారి, ఎం సురేష్ కె పరంజ్యోతి రాజు, ఎం ముసలయ్య,ఏ సత్తిబాబు,వి లక్ష్మి ఇ.రాణి మహేశ్వరి కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

జడ్డంగి, అప్పన్నపాలెంలో రెవిన్యూ సదస్సులు



రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ : మండలంలోని జడ్డంగి సచివా లయం వద్ద శనివారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్ష తన రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామసభ జరిగింది. ఈ పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ కోసం 6 అర్జీలు వచ్చాయని ఆర్ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, తెడ్ల రాంబాబు, విఆర్వో నానాజీ, రైతులు పాల్గొన్నారు. శరభవరం పంచాయితీ అప్పన్న పాలెం గ్రామంలో సర్పంచ్. లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభ జరిగింది. మ్యుటేషన్ కోసం రెండు అర్జీలు వచ్చాయని విఆర్వో రామదాసు తెలిపారు. 35 మంది రైతులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పెద్ద పీట

- విధేయుడికే పట్టం కట్టిన నల్లమిల్లి

అనపర్తి,మేజర్‌న్యూస్ :తెలుగుదేశం పార్టీలో గాని, నేడు కూటమి ప్రభుత్వంలో గాని పార్టీ కోసం పనిచేసిన వారిని పార్టీ తప్పక గుర్తిస్తుంది అనడంలో ఏ మా త్రం సందేహం లేదు. పార్టీకి విశేష సేవలు అందించి అనపర్తి నియోజ కవర్గంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి న్యాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషిచేసిన అనపర్తికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించి పట్టం కట్టడమే నిదర్శమని చెప్పవచ్చు.ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గా అనపర్తికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనపర్తి సాగునీటి సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికైన తమలంపూడి సుధాకర్ రెడ్డి తదుపరి అనపర్తి, బిక్కవోలు బలబద్రపురం, కడియం, జి. మేడపాడు గ్రామాలకు చెందిన నీటి సంఘాల అధ్యక్షుల ఏకగ్రీవ ఆమోదంతో డిసి చైర్మన్ గా కూడా ఎన్నికయ్యారు. తదుపరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్‌గా కూడా ఎన్నికయి పార్టీ పట్ల విధేయత ఉన్నవారికి ఎప్పటికైనా పదవులు లభిస్తాయని నిరూపించారు. గత ఐదేళ్లలో ప్రతిపక్ష హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ ని వెన్నంటి ఉండి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సుధాకర్ రెడ్డి విధేయుడుగా ఆయనకి కుడి భుజంగా వ్యవహరించారు. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా మారినా కూడా వెనకడుగు వేయకుండా పార్టీ వెన్నంటే ఉన్నారు. అధినాయకత్వం పట్ల నల్లమిల్లి నాయకత్వం పట్ల పార్టీ పట్ల తన విధేయతను ఎప్పటికప్పుడు చాటుకుంటూనే ఉన్నారు. నల్లమిల్లి తీరు ఎప్పటినుంచో ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలుసు తన వెన్నంటి నడిచే వారిని అందలానికి ఎక్కించి తీరుతారని అని పార్టీ పట్ల విధేయులుగా ఉన్న వారికి సరైన సమయంలో సరైన న్యాయం అందిస్తారని అనపర్తి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకి ప్రతి నాయకుడుకి తెలుసు. అదేవిధంగా తమలంపూడి సుధాకర్ రెడ్డిని ఈ పదవిలో కూర్చోబెట్టడానికి ఆయన తన శక్తియుక్తులను పెట్టారు. ఈ సందర్భంగా ఈస్టర్ డెల్టా ప్రాజెక్టు కమిటీకి వైస్ చైర్మన్ గా ఎన్నికైన తమలంపూడి సుధాకర్ రెడ్డిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభినందించారు.

డిసెంబర్ 22న ఏపీపీఎస్సీ శాఖ పరమైన పరీక్షలు

- కంప్యూటరు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- పరీక్షలకు హాజరుకానున్న 249 మంది ఉద్యోగులు
- డిఆర్‌వో టి.సీతారామమూర్తి

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఎపిపి ఎస్సీ ద్వారా శాఖ పరమైన పరీక్షలను డిసెంబర్ 22 ఆదివారం నిర్వహిస్తు న్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్వోటి సీతారామమూర్తి తెలిపారు. శనివారం ఎపిపిఎస్సీ ద్వారా శాఖా పరమైన పరీక్షల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో టిసీతారామమూర్తి మాట్లాడుతూ, కంప్యూటర్ పరిక్ష ను డిసెంబర్ 22 తేదీన ఎపిపి ఎస్సీ ద్వారా నిర్వహిస్తున్నట్లు ,పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అదే విధంగా రాజమహేంద్రవరం రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిటిట్యూట్స్ నందు నిర్వహిస్తున్న శాఖాపరమైన పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు, ప్రభుత్వం గుర్తించి అసలు ఫోటో గుర్తింపు కార్డు తో పరీక్ష ప్రారంభించడానికి అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించవలసి ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్ష ఉదయం పరీక్ష ఉ.10.00 నుంచి ఉ .12.00 వరకు నిర్వహిస్తామని అభ్యర్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల తరువాత పరీక్షా కేంద్రం లోకి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. కన్వెన్షనల్ టైప్ పరీక్షలు 10.00 నుంచి ఉ మ.12.00 వరకు నిర్వహిస్తామన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అనుమతించమని , తనిఖీ చేసే సిబ్బందికి సహకరించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తగిన పోలీసులు సిబ్బందిని నియమించాలని, నగర పాలక సంస్థ సానిటేషన్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మెడికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధం చెయ్యలని పేర్కొన్నారు. డిసెంబర్ 22 వ తేదీ పరీక్షకు ఉదయం 249 మంది హాజవుతారని ఎపిపిఎస్సీ అధికారులు తెలిపారు. ఇప్పటికే వారం రోజులు ముందే హాల్ టికెట్స్ అభ్యర్థులకు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ ఎస్ ఓ జె.యశోద, ఎస్ఐ జి..పరశు రామ్, ఎంపిహెచ్ఓకే . సురేష్ బాబు, విద్యుత్ శాఖ డిఈఈ డీ. శ్రీనివాసు , తహసిల్దార్ పి హెచ్ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలే - సమాజానికి శ్రేయేస్కరం

- సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపకులు జ్యోతుల శ్రీనివాస్

రౌతులపూడి,మేజర్‌న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ తమ తోటి వారిపట్ల మానవతా దృక్పథం కలిగి ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే దేశానికే శ్రేయస్కారం అని సాయి ప్రియసేవాసమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు మరియు జనసేన రాష్ట్రనాయకులు జ్యోతుల శ్రీనివాస్ అన్నారు. శనివారం రౌతులపూడి మండలం యువకుడు సుర్ల శ్రీనివాస్ జాతీయ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ప్రియ సేవ సంస్థ ద్వారా గత పది సంవత్సరముల నుండి అనేక సేవ కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉండడం జరుగుతుందన్నారు.. చిన్నప్పటినుంచి సేవా కార్యక్రమాలు అంటే చాలా ఇష్టమని ఆయన అన్నారు.ఓం ఫౌండేషన్ సుర్ల శ్రీనివాస్ వంటి యువకులు ముందుకు రావాలని సేవా కార్యక్రమం పట్ల ఆహ్వాన ఉండి కష్టమైన నష్టమైన తోటి వారికి,ఆపదలో ఉన్న వారికి సహకరించడమే సేవా అన్నారు.మెట్ట ప్రాంతంలో పేదలు నిరక్షరాస్యులుకు ఆర్థికంగా ఆరోగ్యంగా వైద్య విద్య పరంగా అన్నివిదాల అవగాహన లోపం ఉంటుందన్నారు .అలాంటి వారిని ఆయా రంగాలపట్ల అవగాహనపరచి అభివృద్ధి పరచడమే యువకుల యొక్క ముఖ్య లక్ష్యంగా భావించాలన్నారు. విద్యతోపాటు సేవా దృక్పథం సేవాభావం కలిగి ఉంటే దేశ భవిష్యత్తు పునాదులు ఇలాంటి యువకులే అన్నారు.పత్రికలలో చదివి ఈరోజు శ్రీనివాస్ కలవడం జరిగిందన్నారు.ఇటువంటి సేవా దృక్పథం కలిగిన ఎవరికైనా నావంతు సపోర్టు సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట జనసేన సీనియర్ మేకల కృష్ణ., గాది రాజబాబు, అర్జున్ రావు పలువురు ఆయన వెంట ఉన్నారు. అనంతరం సుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జ్ఞాపికను బహుకరించి నన్ను సపోర్ట్ చేయడం సాయి ప్రియ సమితి సేవా వ్యవస్థాపకులు అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎక్సైజ్ దాడులలో 1200 లీ.బెల్లపు ఊట ధ్వంసం

– 10లీ. సారాయి స్వాధీనం

పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పెద్దాపురం మండలంలోని పెద్దాపురం పరిధిలో సూరంపాలెం వెళ్ళు రోడ్డులో గల తవుడు ఫ్యాక్టరీ వెనుక సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 1200 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, 10 లీ. సారాయి సీజ్ చేసి, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ విలువ పెంపుపై అభ్యంతరాలు స్వీకరణ

– సబ్ రిజిస్ట్రార్ విజయలక్ష్మీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు భూ విలువ పెంపుపై అభ్యంతరాలు స్వీకరించడం జరుతుందని, పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ పి.విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గండేపల్లి, పెద్దాపురం, రంగంపేట, కిర్లంపూడి మండలాల పరిధిలోని కొన్ని గ్రామాలకు సంబంధించి పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకు భూ విలువపై అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీనికి సంబంధించి సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో ప్రతిపాదనలు ప్రదర్శించడం జరిగిందని, ఈ నెల 24 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కార్యాలయ సిబ్బంది సుర్ల కాశీ, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించిన మంత్రి కందుల దుర్గేష్

– కూటమి ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో దాదాపు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తుంది
– సాంకేతిక విప్లవానికి ఆద్యుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
– అకాడమిక్ క్వాలిఫికేషన్ తో పాటు సాంకేతిక నైపుణ్యత అవసరం
– మంత్రి కందుల దుర్గేష –కలెక్టర్ పి. ప్రశాంతి

కొవ్వూరు,మేజర్న్యూస్ : రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళ్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా శనివారం కొవ్వూరు నియోజక వర్గంలోని ఏబీఎన్ మరియు పీఆర్ఆర్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. జాబ్ మేళాలో ఇప్పటికే 600 మంది యువత ఉద్యోగాలు సాధించారని, అత్యధికంగా 5 లక్షల వార్షిక వేతనంతో ఒక అభ్యర్థి హెచ్.సీ.ఎల్‌లో జాబ్ సాధించారని ఈసందర్భంగా మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తామన్నారు కొవ్వూరు నియోజకవర్గంలో నిర్వహించిన మెగాజాబ్ మేళాలో 39 ప్రముఖ కంపెనీలు పాల్గొని తమకు అవసరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నాయని తెలిపారు. దాదాపు 1500 మంది నిరుద్యోగ యువత జాబ్‌మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. జాబ్ మేళాలో 600 ఎంపికైన వారు జీవితంలో స్థిరపడాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతిఒక్క యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృషి అభినందనీయమన్నారు. ప్రధానంగా పర్యాటక రంగం, ఐటి డీప్ టెక్నాలజీ, ఏఐ,డ్రోన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన ఏర్పాటు అయిన 20 లక్షల ఉద్యోగాలు కల్పించే సబ్ కమిటీలో తాను సభ్యుడుగా ఉన్నానని ఈ సందర్భంగా తెలిపారు. ఐటీ రంగంలో లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఈ సందర్భంగా సాంకేతిక విప్లవ ఆద్యుడిగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు ఆయా పరిశ్రమలు, కంపెనీలు, ఆర్గనైజేషన్ కు అవసరమైన సాంకేతిక నైపుణ్యత నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు వేగంగా వస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ విద్యకు అనుసంధానంగా సాంకేతిక విద్యను ఇంటర్న్ షిప్‌గా హై స్కూల్, ఇంటర్,డిగ్రీతో పాటు ప్రొఫెషనల్ కోర్సుల్లో కూడా ప్రవేశ పెట్టి ఒక నూతన పాలసీని తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో సచివాలయాల వారి స్కిల్‌కు సంబంధించిన ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నామన్నారు.

దీని ముఖ్య ఉద్దేశం అర్హత కలిగిన అందరికీ ఉద్యోగాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు విద్య పూర్తయిన తర్వాత వారికి ఏ ఉద్యోగం కావాలనుకుంటున్నారో దానికి సంబంధించిన సాంకేతిక నైపుణ్యతపై పట్టు సాధించడం ద్వారాఉద్యోగ అవకాశాలు సులభం అవుతాయన్నారు. ప్రపంచమంతా ప్రస్తుతం స్కిల్ చుట్టూ తిరుగుతుందని, ఎంత సాంకేతిక నైపుణ్యత మన వద్ద ఉంటే అవకాశాలు వాటంతటవే వస్తాయన్నారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు వారి క్వాలిఫికేషన్ ఆధారంగా ఆయా ఉద్యోగాలు అందించాలని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తూ,నేడు కొవ్వూరులో జాబ్ మేళా నిర్వహిస్తున్నమన్నారు. రాష్ట్రానికి పెద్ద కంపెనీలు రావడం వలన స్థానికంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రానున్న ఐదేళ్ళల్లో 20లక్షల ఉద్యోగాలు యువతకు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి,. ఐటీ శాఖ మంత్రి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, ఆర్డిఓ రాణి సుస్మిత, వికాస్ అధికారి కే.లచ్చారావు వివిధ కంపెనీల ప్రతినిధులు, పలువురు అధికారులు, జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

– పాల్గొన్న వైసిపి ఇన్‌చార్జి దవులూరి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పాల్గొని కేక్ కట్ చేశారు. దీనికి ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం దవులూరి దొరబాబు చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, విడదాసరి రాజా, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పరిమి శ్రీను, బోనాసు గుర్రాజు, గుర్రాల యాకోబు, తాటికొండ పెదకాపు, బొబ్బిలి హరిబాబు, గడపా శివ, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య దేవుని నిత్య అన్నదాన పథకానికి రూ 2,44,348/-విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి అన్నవరం గ్రామ వాస్తవ్యులు వీర్ల సూరిబాబు, బ్రదర్స్ దేవస్థానం ఈ ఓ వీర్ల సుబ్బారావుకు చెక్కు రూపంలో రూ 2,44,348/– విరాళంగా అందజేశారు. వీర్ల సూరిబాబు బ్రదర్స్ వారి తండ్రి సూరిబాబు పేరు మీద సంక్రాంతి రోజున అన్నదానం జరిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కొండలరావు, గంట విష్ణు పాల్గొన్నారు.

జి.టి.జి.హెచ్ రాజమహేంద్రవరంనకు కావలిసిన మందులను సప్లయ్ చేయుటకు అర్హత గల ఏజెన్సీలు నుండి టెండర్లకై ఆహ్వానం

– జి.టి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.ఎం.లక్ష్మి సూర్య ప్రభ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ బోధన సామాన్య ఆసుపత్రి, (జి.టి.జి.హెచ్) రాజమహేంద్రవరం నకు కావలిసిన మందులను సప్లయ్ చేయుటకు అర్హత గల ఏజెన్సీలు నుండి టెండర్లు ఆహ్వానించడమైనదని ప్రభుత్వం టీచింగ్ జనరల్ హాస్పిటల్ అదనపు డిఎంఈ /సూపరింటెండెంట్ డా.ఎం. లక్ష్మి సూర్య ప్రభ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని పూర్తి వివరములకు ప్రభుత్వ బోధన సామాన్య ఆసుపత్రి నందు డిసెంబర్ 23 వ తేది నుంచి 2025 జనవరి 6 వ తేది వరకు అన్ని పని దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 గంటల లోపు సంప్రదించగలరని వారు ఆ ప్రకటనలో తెలియజేసారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహనా సదస్సు

రావులపాలెం, మేజర్ న్యూస్ : వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా కామర్స్ అధ్యాపకులు బి.పి.యన్. రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావులపాలెం మండల తహసీల్దార్ పి.ముక్తేశ్వరరావు విచ్చేసి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ వినియోగదారులకు చట్టాలు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, ప్రపంచ స్థాయిలో కూడా ఉన్నాయని, వీటి ద్వారా వినియోగదారుడు తనకు జరిగినటువంటి నష్టానికి ఫిర్యాదు చేయవచ్చని తద్వారా తన నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చని, ప్రజలకు ఈ వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించాలని తెలియజేసినారు. వినియోగదారుల సమాఖ్య డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా చైర్మన్ (కోకో ఫెడ్) అరిగెల బలరామమూర్తి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమ్మీద నివసించు ప్రతి పౌరుడు వినియోగదారుడే అని, మనిషి పుట్టుక నుంచి చనిపోయేవరకు కూడా వినియోగదారుడుగానే కొనసాగుతాడని, ప్రతి వ్యక్తి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వస్తువులను వినియోగిస్తాడని, వినియోగదారునికి వస్తువుకి విడదీయలేని బంధం ఏర్పడుతుందని, చెప్పినారు. తదనంతరం కోకోఫెడ్ జిల్లా ఇంచార్జ్ ఎస్.ఆదిత్య కిరణ్ మాట్లాడుతూ వినియోగదారుని చట్టాలు చాలా బలంగా ఉన్నాయని, వినియోగదారునికి తాను కొన్నటువంటి వస్తువు ఖరీదు మీద ఏ విధమైన పెద్ద నష్టం జరిగినప్పుడు వెంటనే వినియోగదారుని చట్టాలను ఆశ్రయించాలని, ఆ కంపెనీ ఓనర్ పై ఫిర్యాదు చేయాలని, తద్వారా తన యొక్క నష్టాన్ని పోయిన సొమ్మును తిరిగి రాబట్టుకోవచ్చని చెప్పడం జరిగినది. మరియు కోకో ఫడ్ సభ్యులు ఏ.అమరేశ్వరరావు, మెర్ల శాస్త్రులు, ఎస్.భీమేశ్వరరావు, గుబ్బల మూర్తి వినియోగదారుని హక్కులపై మాట్లాడటం జరిగినది. విద్యార్థులకు వ్యాచారచన, వక్తృత్వం, క్విజ్, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది, విద్యార్థులచే వినియోగదారులు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. తదనంతరం విద్యార్థులచే వినియోగదారుల చట్టాలపై, హక్కులపై, వివిధ నినాదాలు ఇచ్చుకుంటూ ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, అధ్యాపకులు దుర్గాదేవి, రాజేంద్ర, సిద్ధార్థ, హరిబాబు, రజని, యువరాజు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

రాష్ట్ర చరిత్రలో చెరగని సంతకం వైయస్‌జగన్ - ఒమ్మి రఘురామ్

– ఘనంగా 52వ పుట్టినరోజు వేడుకలు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాటకు కట్టుబడి, పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని, మేనిఫెస్టో ను ఒక భగవద్గీత గా, ఒక ఖురాన్ గా, ఒక బైబిల్ గా భావించి ఎన్నికల హామీలు 98% పూర్తి చేసి ఆంధ్రరాష్ట్ర చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్న సంక్షేమసారధి మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి గారని కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ముందుగా వై యస్ రాజశేఖర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన చేశారన్నారు. ప్రతి మారుమూల గ్రామములోను ఆయన పాలనలో నిర్మితమైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు దర్శనం ఇస్తున్నాయని అన్నారు. ఆయన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపలో ఉన్నాయన్నారు. ఈరోజు జగన్ విలువ ప్రతి పేదవానికి తెలుస్తుందని అన్నారు.డా.అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అమలు పరిచిన నాయకుడు వైయస్ జగన్ అని, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అమలు పరిచి, విద్య , వైద్యం లో సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిన నేత జగన్ అన్నారు.

జగన్ రాష్ట్రానికి ఎంత అవసరమో ఈరోజు కూటమి ప్రభుత్వ పాలన చూసిన ప్రతి ఒక్కరికి అర్థమౌతుంది అన్నారు. జగన్ పాలనలో ప్రజలు బాగుంటే ఈరోజు చంద్రబాబు సొంత వర్గం, కూటమి నాయకులు బాగు పడుతున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి గారు ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వేడుకల్లో పార్టీ శ్రేణులు ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను,కర్రి నారాయణ మూర్తి,కొట్టు శివరామకృష్ణ, రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు,అప్పికొండ రమణ,దత్తి శ్రీనివాసు, మండపాక శ్రీను,మండపాక యేసు, గుర్రం గాంధీ, గుర్రం రూప, మల్లువలస శ్రీహరి, పచ్చిపులుసు వీరబాబు,ముక్కా నాగు,సిమ్మ శ్రీను, మర్రి పృద్వి రాజు,కొల్లు యేసు, కందికట్ల రాజు తాడి రాంబాబు,కేతగిరి రఘురామ్,కొల్లు సతీష్, ఒమ్మి నాగేంద్ర ప్రసాద్, దంద్రు అప్పారావు, పక్కుర్తి శివ,కొల్లు రాంబాబు, వైభోగల సత్యనారాయణ, కంచిబోయిన హరీష్, తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగన్ మోహన్ రెడ్డి

– పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : జనం మెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో... పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక (సౌజన్య దివ్యాంగుల ట్రస్ట్) ఆశ్రమంలో ఉన్న దివ్యా%శీ%గులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ప్రజా సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసే విధంగా నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించే విధంగా మరియు మహిళలకు సముచిత స్థానం కల్పించే విధంగాను అన్ని పదవుల్లోనూ తగిన ప్రాధాన్యతని ఇచ్చారని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మేనిఫెస్టోను కచ్చితంగా అమలు చేసి చూపించారని, చెప్పిన సమయానికి చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు, మండల నాయకులు, వార్డు కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ శోధనకు మార్గదర్శకమైనది ధ్యాన శోధన

– ధ్యానం ద్వారా మానసిక సమతుల్యత లభిస్తుంది –పీఠాధిపతి ఉమర్ ఆలీషా

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఆత్మశోధనకు మార్గదర్శకమైనది ధ్యాన శోధన అని, ధ్యానం ద్వారా మానసిక సమతుల్యత, పరిపూర్ణత లభిస్తుందని శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ధ్యాన మందిరంలో నిర్వహించిన ధ్యాన సాధనను ఉద్దేశించి చరవాణి ద్వారా పీఠాధిపతి ఉమర్ ఆలీషా ప్రసంగించారు. భారతీయ సంస్కృతిలో పురాతనమైన, ఉత్కృష్టమైనది ధ్యాన సాధన అని, ధ్యానం మూలం మిథం జగత్ అనగా ఇహానికి, పరానికి వారది ధ్యానమని, ఈ పీఠం ప్రభోధం చేయు త్రయీ సాధన లో మంత్ర సాధన, జ్ఞాన సాధన, ధ్యాన సాధన శారీరక, మానసిక వ్యవస్థను నియంత్రిస్తూ... సమాజంలో సుఖంగా, శాంతి గా జీవిస్తూ... ముముక్షత్వం పొంది తరించు మార్గము ద్వారా జీవితాన్ని సుసంపన్నం చేసుకోవచ్చని తెలిపారు. పీఠం సెంట్రల్ కమిటీ సభ్యుడు ఏ.వి.వి సత్యనారాయణ సత్యనారాయణ మాట్లాడుతూ... ధ్యాన సాధన విధానం వివరించి, ధ్యానం అంతర్ దృష్టిని అభివృద్ధి చేయునని అన్నారు. పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు, ధ్యానం యోగా లో ఒక భాగం అని చెబుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరీ, ప్రశాంతంగా జీవితాన్ని గడప వచ్చునని, ఎంత పెద్ద సమస్యనైనా చిన్నది గా ఊహించుకుని, పరిష్కరించుకోగల మానసిక శక్తిని ధ్యానం ద్వారా పొందవచ్చు అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. కృష్ణ కుమార్ సాంకేతిక సహాయం అందచేశారు. వందలాది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హైందవ శంఖారావం విజయవంతం చేయండి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ తలపెట్టిన హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం జే అన్నవరంలో జనవరి 5న నిర్వహించే హైందవ శంఖారావం సభకు హైందవ అభిమానులంతా లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అని విజ్ఞప్తి చేశారు. శనివారం ఏలేశ్వరం మండల పరిధిలోని జీ అన్నవరం గ్రామంలో హైందవ శంకరామ్ పోస్టర్లు విడుదల చేశారు. కంబాలపాలెం గ్రామంలో బూత్ కమిటీ మెంబర్ కొప్పిశెట్టి సత్యనారాయణ అస్వస్థకు గురి కావడంతో భాజపా కార్యకర్తలతో కలిసి ఆయన్ని పరామర్శించారు. అలాగే పరిమితడక గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బూత్ నెంబరు సంకురయ్య యో విషయంలో అడిగి తెలుసుకున్నారు.

కుడా ఛైర్మన్ తుమ్మల బాబుకు వేదపండితుల ఆశీర్వచనం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు శనివారం కుడా ఛైర్మన్ (కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ ఆధారిటి) తుమ్మల రామస్వామి (బాబు)కు పట్టణంలో గల క్యాంప్ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలుసుకుని సత్కరించి, అనంతరం వేదపండితులచే వేద ఆశీర్వచనాలు అందజేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

దుప్పిని హత మార్చిన ఘటనలో ఫారెస్ట్ అధికారులు దర్యాప్తు

రాజవొమ్మంగి,మేజర్న్యూస్: మండలంలోని ముంజవరప్పాడు గ్రా మ శివారు జీడి మామిడి తోటలో కొందరు దుండులు దుప్పిన హత మార్చి సాక్షాలు లేకుండా చేసిన ఆనవాళ్లు రాజవొమ్మంగి ఫారెస్ట్ అధికారులు పరిశీలించడం జరిగింది. శనివారం ఉదయం ఫారెస్ట్అధి కారులకు వచ్చిన సమాచారం మేరకు ఎఫ్ ఆర్ ఓ ఉషా రాణి ఆధ్వర్యంలో ఎఫ్ ఎస్ ఓ రాము,ఎఫ్ బి ఓ ఆనంద్, సూర్య ప్రసాద్ ముంజవరపాడు వెళ్లి ఎంక్వయిరీ చేసి గ్రామంలో ఒకరి ఇంటి వద్ద అడవి జంతువు మాంసం స్వాదీనం చేసుకున్నారు. దుప్పిని హత మార్చిన ఘటన పై ఫారెస్ట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పెద్దాపురం నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో సామర్లకోట వైసీపీ క్యాంప్ కార్యాలయం నందు, సిరి మానసిక వికలాంగుల పాఠశాల నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం సిరి పాఠశాల విద్యార్థులకు, సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట,పెద్దాపురం మున్సి పల్ వైస్ చైర్మన్లు వూబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎం.పి.పి బొబ్బరాడ సత్తిబాబు,ఐయ్యరక విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఆవలా లక్ష్మి నారాయణ, వైసిపి పట్టణ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు తలారి దొరబాబు,వైసిపి నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు సేపే రూప, వైసిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలికి కుసుమ చంటిబాబు,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ,సేపెని సురేష్,వైసిపి నాయకులు మోరంపూడి రంగా,చిట్టిమాని శ్రీనివాస్,ఇరుసుమల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో ఘనంగా వై.ఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆత్రేయపురంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి కేక్ కటింగ్ నిర్వహించి దగ్గర్లో గల పీహెచ్సీలలో పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు ఆత్రేయపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో జగ్గిరెడ్డి వినూత్న రీతిలో నవరత్నాలలో విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ రైతుభరోసా,చేయూత, అమ్మఒడి,వాహనమిత్ర లబ్ధిదారులు చేత కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల రూపంలో జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు ముగుస్తున్నా గాని సూపర్ సిక్స్ మాటే మర్చిపోయారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువూరి రామకృష్ణంరాజు, పచ్చమట్ల గోపాల్ రాజు, కనుమూరి శ్రీనివాసరాజు, కప్పల శ్రీధర్, వేముల శ్రీనివాస్, ముదునూరి కృష్ణంరాజు, కర్రీ నాగిరెడ్డి, సరేళ ధనలక్ష్మి, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

కరుటూరికి పిసి ఉపాధ్యక్ష పదవి

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : గోపాలపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన అంకంపాలెంకు చెందిన కరుటూరి నరసింహారావుకు మరో పదవి వరించింది. అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ కమిటి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికయ్యారు. ఈయన గతంలో గ్రామ సర్పంచ్‌గా, వాడపల్లి దేవస్థానం చైర్మన్ గా పనిచేసి అందరి మన్ననలు చూడగొన్నారు. ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్ష పదవికి ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, ముదునూరి వెంకటరాజు, ముల్లపూడి భాస్కరరావు, నియోజకవర్గ దేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి పాటుపడతానని, సాగునీటి సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రబీ సాగుకు నీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలి

కాకినాడ, మేజర్‌న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైతులకు రబీ సాగులో నాణ్యమైన విత్తనాలు, సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడడంతోపాటు రబీ సాగుకు నీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్ణయించింది.శనివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ జడ్పీ సమావేశ హాలులో చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, ఐ.వీ.రావు, అనంత ఉదయ్ భాస్కర్, కుడిపూడి సూర్య నారాయణ, రాజమండ్రి రూరల్ అనపర్తి, కాకినాడ రూరల్, మండపేట, పి.గన్నవరం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పంతం నానాజీ, వేగుళ్ళ జోగేశ్వరరావు, గడ్డి సత్యనారాయణ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన రాముడు, చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భారత్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి డీఆర్వో కె.మధవి ఇతర అధికారులను జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు సభకు స్వాగతం పలుకగా, తొలుత ప్రభుత్వ విప్‌గా తొలిసారిగా సభ విచ్చేసిన ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు శుభాకాంక్షలు తెలియజేసి వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను ప్రభుత్వ విప్‌గా నియమించిన తర్వాత తొలిసారిగా సరిగా జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆధ్వర్యంలో చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ, మండలం స్థాయిలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు చర్చించేందుకు ఈ సభ చక్కని వేదిక అని అన్నారు. అనంతరం సభ యధావిధిగా అజెండాలోని వ్యవసాయం, జలవనరులు, వైద్య ఆరోగ్యం, డ్వామా, డీఆర్డీఏ, ఉచిత ఇసుక విధానం తదితర శాఖల అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ కీలకమైన అంశాలపై సభ్యులు, ఎంపీపీలు, శాసనమండలి, శాసన సభ్యులు, లేవనెత్తిన సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రబీ సీజన్‌లో రైతు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిన విధానం సక్రమంగా జరిగేందుకు క్షేత్రస్థాయి అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్, పశువుల షెడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రతి మూడు నెలలకు జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్వసభ్య సాధారణ సమావేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు జడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలియజేశారు. శాసనమండలి సభ్యులు ఐ.వి.రావు మాట్లాడుతూ జిల్లా పరిషత్తు పరిధిలోని చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను సకాలంలో అందించాలన్నారు. స్థానిక సంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తమ పీఎఫ్ స్లిప్పులు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా కారుణ్య నియామకాల ఖాళీగా భర్తీ పూర్తి చేయాలన్నారు. శాసనమండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ ఇరిగేషన్, డ్రైనేజీ కాలువలు పరిశ్రమలు, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను విడుదల చేయకుండా కట్టుదట మన చర్యలు చేపట్టాలన్నారు. శాస నమండలి సభ్యులు తోట త్రిమూర్తులు మాట్లాడుతూ జడ్పిటిసి సభ్యులు తమ పరిధిలో చేపట్టిన వివిధ పనులకు బిల్లులు విడుదల చేయా లన్నారు. ఇసుక రాంపుల వద్ద సరిహద్దులు దాటి ఇసుక తవ్వడం, రాత్రి 9 గంటల వరకు లోడింగ్ చేయకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ జడ్పిటిసి సభ్యులు గత సమావేశంలో లేవనెత్తిన అంశాలకు తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలన్నారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ప్రయోజనాలను పర్యవేక్షించాలన్నారు. పంపులు మరమ్మతులు, బిల్లులు మంజూరు కాకపోవడం వంటి సమస్యల ద్వారా ఎత్తిపోతల పథకం లక్ష్యం నిర్వీర్యం అవుతుందని వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. గత ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సేవా కేంద్రాల కింద పేరు మార్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు అనుగుణంగా రైతులు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని అమ్ముకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మండపేట శాసనసభ్యులు వేగళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం కీలక అంశాలు చర్చించేందుకు సద్వినియం చేసుకోవాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకొని సమయ భావం పాటిం చాలన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ కాకినాడ గ్రామీణ వాకలపూడి, వలసపాకల, రమణయ్య పేట పరిసరం ప్రాంతాల్లో వివిధ పరిశ్రమల నుంచి విడుదలవుతున్న దుమ్ము, వాయు కాలుష్యలపై తగు చర్యలు చేపట్టాల న్నారు. అదేవిధంగా కొంగోడు వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాటా డుతూ స్థానిక సంస్థలకు అత్యధిక నిధులు ఇచ్చిన ఘనత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి దక్కుతుందన్నారు. పి.గన్నవరం మండ లంలోని నరేంద్రపురంలో ఉన్న పీహెచ్సీలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు.సమావేశంలో డిప్యూటీ చైర్మన్ మెరుగు పద్మలత, జేడ్పీ సీఈవో వీ.వీ.వీ.ఎస్. లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో రామ్‌మోహన్, ఏవో ఎం.బుజ్జిబాబు, ఇతర అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులు విద్య ఉపాధి ఉద్యోగ రంగాల్లో రాణించేలా ఐటీడీఏ కృషి చేయాలి

- ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు

చింతూరు,మేజర్‌న్యూస్ : గిరిజనులు విద్యా, ఉద్యోగ, ఉపాది, వ్యాపారాల్లో అభివృద్ధి చెందేలా ఐటీడీఏ కృషి చేయాలని ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం చింతూరు ఐటిడిఏ పర్యటనకు వచ్చిన ఆయనను అధికారులు ప్రజాప్రతి నిధులు, వివిధ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ట్రైకార్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి ఆయన స్పష్టంగా అడిగి తెలుసుకున్నారు. ట్రైకార్ ద్వారా వచ్చే నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం విద్యా,ఉపాధి, వ్యాపారంగాల్లో గిరిజనులు నిలదొక్కునేలా ఐటీడీఏ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాల కోసం తర్ఫీదునివ్వటం సివిల్స్ కోచింగ్, వ్యవసాయ అభివృద్ధి, వ్యాపార అభివృద్ధి, యంత్రాల కొనుగోలు లోన్లు తదితర అంశాలపై ఆయన మాట్లాడి ఎటువంటి అవసరం వచ్చినా తన వంతు సహకారంగా నూటికి నూరు శాతం సహకరిస్తానని, గిరిజనుల అభివృద్ధి తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని వ్యవసాయ రంగంలో గిరిజనులు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని గిరిజనులకు అందిపుచ్చేలా చేసి వ్యవసాయ అభివృద్ధికి ఐటీడీఏ దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. నాలుగు మండలాల్లో వైటీసీలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు శిక్షణ నివ్వాలని ఐఏఎస్ ఐపీఎస్ వంటి ఉద్యోగాలు గిరిజన విద్యార్థులు పొందేలా ఐటీడీఏ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు, ఆధునిక సాంకేతికతో వివిధ రకాల వ్యాపార అభివృద్ధి కూడా గిరిజనులు చేసేలా వారందరికీ తర్ఫీదుని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ డైరెక్టర్లు లావణ్య, కృష్ణారావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు. టైగర్ డైరెక్టర్‌కు స్వాగతం పలికిన వారిలో ఏపీఓఐటీడీఏ జగన్నాధరావు, ఏఓ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

'ఆదిత్య'లో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : మానసిక బానిసత్వం నుండి విముక్తి చెంది అంతర్గత (మానసిక) ప్రపంచాన్ని సంస్కరించుకోవడానికి ప్రతి మనిషికి ధ్యానమే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ యోగా విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్య చిట్టూరి చిట్టిబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీనగర్ ఆదిత్య జూనియర్ బాలికల కళాశాల సెమినార్ హాల్‌నందు ఆదిత్య బాలికల హాస్టల్ విద్యా ర్థులతో ఈ రోజు ఉదయం 5.30 గంటలకు ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆ్రా. యోగ విద్యాపీఠం, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కాకినాడ సహకారంతో ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు అంతర్గత శాంతి, విశ్వ సమరసత, శ్రేయస్సులే లక్ష్యంగా "1వ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవము"ను ఘనంగా నిర్వహిం చడమైనది. ఈ సందర్భంగా యోగాచార్య చిట్టిబాబు ప్రార్థన శ్లోకంతో ధ్యాన తరగతులు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ధ్యానం విశిష్టత, ఆవశ్యకత, అభ్యాస విధానాన్ని తెలిపి, ధ్యాన సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రవచన చక్రవర్తి చాగంటి పురస్కార గ్రహీత, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ సామాజికవేత్త టి.ఆదిత్య శర్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ధ్యానం ద్వారా అంతఃకరణాలు (బుద్ధి, అహకారం, మనస్సు) ను శు ద్ధి చేసుకుని, దృఢ చిత్తులుగా బలపడటానికి విద్యార్థిదశలో ధ్యానసాధన ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమానికి విచ్చేసి, ధ్యానశిక్షణ అందించిన యోగ గురువు చిట్టిబాబును, పాల్గొన్న విద్యార్థినులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, కార్యదర్శి ఎన్.దీపక్ రెడ్డి అభినందనలు తెలిపారు. శాంతి మంత్రం, సంకల్పంతో కార్యక్రమాన్ని ముగించడమైనది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, జాతీయ యోగాసన కోచ్ ధర్మాడి శాంత ప్రసాద్, కరప ఆయుష్ శాఖ యోగా శిక్షకులు పి.లోవరాజు, కాయకల్ప యోగ శిక్షకురాలు పి.కల్పన, సౌజన్య, రాక్ యోగా అకాడమీ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర యోగ క్రీడాకారులు, హాస్టల్ సిబ్బంది, 300 విద్యార్థినులు పాల్గొన్నారు.

పర్యాటకులకు కనువిందు చేస్తున్న అఖండ గోదావరి నది ప్రాంతం

- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : అఖండ గోదావరి నది ప్రాంతం ప్రకృతి అందాలు, రమణీయత మధ్య ఎంతో ఆహ్లాదకరంగా పర్యాటకులను కనువిందు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక మండల పరిధిలోని లొల్ల లాకులు వద్ద కోనసీమ సంక్రాంతి సంబరాలు పేరిట జనవరి 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న ఈతల పోటీలు, గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీల సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కరపత్రాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి ప్రాంత పచ్చదనం, మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే గోదావరి నీటి సమ శీతోష్ణస్థితి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయనీ ఆ దిశగా ఈ ప్రాంతం పర్యాటకంగా విరాజిల్లనున్నదని ఆయన అభిలాషించారు. సంక్రాంతి పండుగలకు తెలంగాణ, ఇతర ప్రాంతాల నుండి పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున జనవరి 11, 12, 13 తేదీలలో ఈ ప్రాంత విశిష్టత కీర్తి ప్రతిష్టలను నలుమూలల వ్యాపింపజేసేదిశగా ఈతల పోటీలు, గాలిపటాల పోటీలు, ముగ్గుల పోటీలు, కోనసీమ సంక్రాంతి సంబరాలు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీనీ అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి సంకల్పించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఆయా రంగాలలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుగా తమ తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తరఫున కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వారి సిబ్బంది, పోలీస్ ఇరిగేషన్ మత్స్య, శాఖలు సమన్వయంతో ఈ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. అయితే లొల్ల లాకుల వద్ద పర్యాటకుల వసతి, వాహనాల పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఇదొక అద్భుతమైన చక్కటి సదవకాశమని ఆయన తెలిపారు.

స్థానిక శాసనసభ్యులు బండారు సత్యా నందరావు మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు గోదావరి ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో శ్రమించారని ఆయన నిర్మించిన డెల్టా ఆనకట్టకు అనుబంధంగా ఉన్న లోల్ల లాకులు వద్ద ఆహ్లాదకరంగా పర్యటన ఆకర్షించే విధంగా పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. లొల్ల లాకులు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి పర్యాటకశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఆ దిశగా ఏర్పాటుకు వారు సుముఖత వ్యక్తం చేసినట్లు శాసనసభ్యులు తెలిపారు. ఈ ప్రాంతం ఒక ప్రక్క పచ్చదనం, మరొక ప్రక్క గోదావరి నీటితో ఆహ్లాదకరంగా ఉండడం వల్ల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేందుకు అవకా శాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, ఆత్రేయపురం మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకంపై ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సు

చింతూరు, మేజర్ న్యూస్ : మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, యంత్రాల్లో మార్పులు, వాటిలో వాడే ఆయిల్స్ యొక్క పనితనంతోపాటు పనిచేసే గంటల పెంపుదలనేది నేటి ఆధునిక సాంకేతిక సాధించిన ప్రగతి. కానీ నేటికీ మారుమూల పల్లెలో ఉండే ట్రాక్టర్ యజమానిలు, ట్రాక్టర్ నిర్వహణలో ఉపయోగించే ఆయిలు ఇంకా పాతకాలంనాటి పద్ధతులను అవలంబించడం వల్ల నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి, దానిని దృష్టిలో పెట్టుకొని క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ కు చెందిన ప్రతినిధుల బృందం చింతూరులో శనివారం ట్రాక్టర్ యజమానులకు ఇంజన్ ఆయిల్ వాడకంపై అవగాహన సదస్సును నిర్వహించింది. ఆధునిక సాంకేతిక విధానం ప్రకారం గతంలో 350 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చాల్సిన రోజుల నుండి నేడు 1000 గంటలకు ఇంజన్ ఆయిల్ మార్చే పరిస్థితికి ఇంజన్ ఆయిల్ కంపెనీలు ఆయిల్ ఉత్పాదనను అభివృద్ధి చేసినట్టు వారు పేర్కొన్నారు. అందులో భాగంగానే క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ వాడకం 1000 గంటల వరకు ఇంజన్ ఆయిల్ మార్చే పని లేకుండా రైతులకు లాభదాయంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా రైతులకు వివిధ రకాల ఆయిల్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాస్ట్రాల్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ హరిప్రియ, టీం లీడర్ సతీష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్త జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

- భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శని వారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువ జామునే భక్తులు బారులు తీరారు అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది.

వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రసాద వితరణ అన్నదానం నిర్వహిం చారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేం ద్రవరం గోకవరం విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.33 లక్షలు సమకూరింది. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది, ఎస్సై ఎస్.రాము ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉపాధ్యాయులు లేక ఆందోళనలో విద్యార్థులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గురుకులాల్లో ఉపాధ్యాయులు లేక టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు తదితరులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్య వ్యవస్థపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టడం లేదన్నారు. డిప్యూటీ సి.యం దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే ఖరారు కావడంతో గురుకులాల్లో చదువుతున్న టెన్త్, ఇంటర్ విద్యార్థులు తీవ్ర గందరగోళానికి గురౌతున్నారని, వారి విద్య భవిష్యత్ కొరకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఆదివాసీలపై వివక్ష చూపిస్తున్నట్లుగా కనిపిస్తుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు విమర్శించారు. ఇప్పటికే 30 రోజులకు పైగా గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు వారి డిమాండ్స్ కోసం సమ్మె చేస్తున్నారని, అందువల్ల ఆయా గురుకులాల్లో ఇంగ్లీష్ మిడియం చదివే విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, వేరే స్కూల్స్ నుండి సీఆర్టీ లను డిప్యూటేషన్ పద్ధతిలో పంపించినప్పటికి వారు సరిగా బోధన చేయడం లేదని, ఈ విషయాలు తమతో చెప్పుకుని విద్యార్థులు అవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. వాస్తవానికి ఆదివాసీ విద్యార్థుల మేధాశక్తి, మైదాన ప్రాంత విద్యార్థుల మేధాశక్తితో పోటీ పడలేదని, తాబేలుకు-కుందేలుకు మధ్య పోటీ లాంటిదని, ఇప్పటికే నాణ్యమైన విద్య బోధన లేక ఏజెన్సీ విద్య కుంటిపడిందని, విద్య వ్యవస్థలో చాలా లోపాలు ఉన్నాయని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టడం లేదని, గత 3 సంవత్సరాలు నుండి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకల్లో ఐటిడిఏ పిఓ, సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం, నాణ్యమైన న్యాయం మాకు ప్రాధాన్యమైన అంశాలని సభా ముఖంగా తెలిపినప్పటికి వాటిపై దృష్టి పెట్టకపోవటం పట్ల అధికారులపై, స్థానిక ప్రజాప్రతినిధులపై ఆదివాసీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టెన్త్, ఇంటర్ చదివే గురుకుల విద్యార్థులకు తక్షణమే భరోసా కల్పించి, వారి విద్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమయితే డిప్యూటీ సియం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లాలని, మీ వల్ల కాదు అనుకుంటే, ఆ విషయం మాకు తెలియపరిస్తే తామే ఆదివాసీ విద్యార్థుల విద్య భవిష్యత్ కోసం డిప్యూటీ సి.యం. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలసి ఈ సమస్యకు పరిష్కారం కోరుతామ

శ్రీ మీనాక్షి సిల్క్స్‌చే పిల్లలకు నూతన వస్త్రాల పంపిణీ

కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ చేయుత భవన్లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు పిఠాపురంలోని ప్రముఖ వస్త్రాల షో రూమ్ అయిన శ్రీ మీనాక్షి సిల్క్స్ అధినేత పప్పు సూర్యనారాయణ పండుగల సందర్భంగా సుమారు 25 వేల రూపాయలు విలువచేసే నూతన వస్త్రాలను మరియు స్నాక్స్ అందించడం జరిగిందని చేయూత సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.ఆలీ తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు కావలసిన అవసరాలకు సహాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సూర్యనారాయణ ప్రకటించారు, చేయూత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మంది లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమాల్లో చేయూత సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.రవి కుమార్, వీర్రాజు, వంశీ, మీనా, కామేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు వైఎస్ జగన్

– నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రామచంద్రపురం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు,అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరపారు. ముందుగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తల అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనసున్న మారాజు అని, ఆయన ఎప్పుడూ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలుస్తారని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, కౌన్సిలర్ పెంటపాటి శ్రీను, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కోఆప్షన్స్ సభ్యులు మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆయోధ్య శ్రీరామధనుర్భాణాలను దర్శించుకుని పరవశులైన భక్తులు

కాకినాడ, మేజర్న్యూస్ : అయోధ్య శ్రీరాములు వారికి సమర్పించనున్న స్వర్ణ రజిత ధనుర్భాణాలను దక్షిణాది రాష్ట్రాలతో పాటు అయోధ్య పూరి ఇతర ప్రాంతాలలో ఉన్న దివ్య క్షేత్రాలు, పీఠాధిపతులు, మఠాధిపతులు మరియు ప్రసిద్ధ దేవాలయాలలో ఈ ధనుర్భాణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాక ఆయా ప్రాంతాలలో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. ధర్మపురి క్షేత్రంలో గత 300 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న సీతారామ్ బాబా స్వయంగా ధనుర్భాణాలను దర్శించుకుని పూజచేయడం ఆ ప్రాంతవాసులందరూ వీరిని సాక్షాత్ ఆంజనేయస్వామిగా ఆరాధిస్తారు. గత నాలుగు దశాబ్దాలుగా ధర్మప్రచార కార్యక్రమంలో తన జీవితాన్నే అంకితం చేసిన ఉమాశివ స్వామిజీ కూడా ధనుర్భాణాలను దర్శించుకుని వేలాది మంది భక్తుల సమక్షంలో పూజచేయడం జైశ్రీరామ్ అంటూ నినాదాలతో ఆప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ అయోధ్యలో నివాసం ఉంటున్న అయోధ్య నగర సీతారామసేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరామ భక్తుడు, ఆంధ్ర ప్రాంత తెనాలి వాసి అయిన చల్లా శ్రీనివాస శాస్త్రి చే ఈ ధనుర్మానాలను తయారు చేయించడం జరిగింది. 13 కేజీల వెండి ఒక కేజీ బంగారంతో ఏడు అడుగులు ధనస్సు మరియు ఆరు బాణాలను చెన్నై నగరంలో తయారు చేయించారు. మొత్తం 14 కేజీలు ఉన్న ఈ ధనుర్భాణాలను రాములు వారి వనవాసానికి సంకేతంగా రూపొందించడం జరిగిందని శ్రీనివాస శాస్త్రి వివరించారు. 2024 జూలై నెలలో అయోధ్య రామాలయంలో ఈ ధనుర్భాణాలకు తొలి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రముఖ పుణ్యక్షేత్రాలందు స్వయంభు దేవత విగ్రహాల ముందు ఉంచి ప్రత్యేక దర్శనాలను ఏర్పాటు చేశారు. 2025 జనవరి 22న అయోధ్య శ్రీరాములు వారికి సమర్పిస్తున్నట్లు శ్రీనివాస శాస్త్రి ప్రకటించారు.అయోధ్య శ్రీరామ జన్మభూమిపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన మరుసటి రోజున చల్లా శ్రీనివాస

శాస్త్రి అయోధ్యకు వెళ్లి శ్రీరాముల వారి దర్శనం చేసుకుని తన వంతు భగవంతుడికి సేవ చేయాలన్న కోరికతో అయోధ్య వాసిగా మారిపోయారు. అయోధ్య రామాలయ నిర్మాణ సమయంలో ఐదు వెండి ఇటుకలను తయారు చేసి అందించారు. అయోధ్యలోనే నివాసం ఉంటూ ప్రతిరోజు రాములవారి దర్శనానికి వస్తున్న భక్తులకు ప్రసాద వితరణ రూపంలో ప్రతిరోజు పదివేల లడ్డూలు తయారు చేయించి ఉచితంగా అందిస్తూ రాముల వారి సేవ చేస్తున్నారు. రామేశ్వరం నుండి అయోధ్యకు రాములు వారు కాలినడకన చేరుకున్నారన్న విషయం పురాణాల ద్వారా తెలుసుకొని అదే మార్గంలో ఈరజత స్వర్ణ ధనుర్భాణాలను భక్తియాత్రగా తీసుకువెళ్లి రాములవారికి సమర్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

శ్రీరాములవారికి అందజేయనున్న ఈనూతన ఆభరణాలైన ధనుర్భాణాలను దక్షిణాది రాష్ట్రాలలో ఈ ప్రముఖపుణ్యక్షేత్రాలు అయినా గోకర్ణం, కంచి, శృంగేరి, భీమవరం,పాలకొల్లు, తిరుపతి, హైదరాబాద్, ఒంటిమిట్ట రామాలయం, భద్రాచలం, ద్వారకాతిరుమల, అన్నవరం, ద్రాక్షారామం, అమలాపురం పరిసర ప్రాంతాలతో పాటు పూరి మొదలైన ప్రాంతాలకు తీసుకువెళ్లి ఆయా క్షేత్రాల్లో ఉన్న భగవత్ మూర్తుల వద్ద ఉంచి పూజలు చేయించి భక్తులు దర్శనం కల్పించారు.

ఈ ఆరు మాసాల కాలంలో 56 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఒక అంచనా. 2025 ఫిబ్రవరి మాసంలో అయోధ్య నగరం నందు 150 కోట్ల రూపాయల వ్యయంతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేక రామాలయాన్ని నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ ఆలయంలో సూర్య మరియు చంద్ర వంశాలకు చెందిన రాజులతోపాటు శ్రీ రాములవారి సమయములో ఉన్న ఋషులందరి విగ్రహాలను సుమారు 450 విగ్రహాలు ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తన పర్యటన ఆధ్యాత్మిక వాతావరణంలో దిగ్విజయంగా జరిగిందని, కాకినాడ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి స్వీయ పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది అన్నారు.ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ కార్యనిర్వహణాధికారి పీవీఆర్కే ప్రసాద్ సతీమణి గోపిక ప్రసాద్ స్వయంగా వచ్చి ఈ ధనుర్భాణాలను దర్శించుకున్నారన్నారు. ప్రసంగ చక్రవర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారులు డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు, వెదురుపాక గాడ్ తోపాటు కాకినాడ శ్రీపీఠం, రాజమండ్రి ఉత్తరాది మఠ అధికారి సుధా పండితులు విజయసింహచార్, కాకినాడ మధ్వ సభ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శి జ్యోతిష్య పండితులు సీనియర్ జర్నలిస్ట్ డా.యాతగిరి పరశురామ్, రాచూరి శేషగిరిరావు ప్రముఖ వైద్యులు వేదాధ్యయన కుటుంబం అయిన న్యూ ట్రస్టు హాస్పిటల్ ఒపెన్ హార్ట్‌సర్జరీ వైద్యులు డాక్టర్ నిషాంత్, ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత కాకినాడ లిటరరీ అసోసియేషన్ (టౌన్ హాల్) కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య తోపాటు అనేక మంది ప్రముఖులు దర్శించుకున్నవారిలో ఉన్నారు.

ఎపిఎన్జీవో హోంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

కాకినాడ,మేజర్న్యూస్: ఎపిఎన్‌జిజివో సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శనివారం కాకినాడ ఎన్జీవో హోంలో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామమోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమవేశం నందు ఐఆర్ చెల్లింపు గురించి, ఓపిఎస్ అమలు గురించి, హెల్త్ కార్డులు మరియు పెండింగ్లో ఉన్న డిఎ బకాయిలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ మరియు ఈఎల్ యొక్క ఎన్క్యాష్మెంట్ మొదలైన వాటి గురించి చర్చించడం జరిగినది. ఈ సమావేశం నందు ముఖ్య అతిథిగా ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం జిల్లా కార్యదర్శి పేపకయాల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ళ చంద్రరావు, కె.రాజుబాబు, సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వై.పద్మమీనాక్షి మరియు 21 యూనిట్స్ అధ్యక్షులు, కార్యదర్శిలు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా కన్వినర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొంతమంది బాధితులకు ఆర్థిక భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్టు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ శనివారం తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.4.90,695 లక్షలు రూపాయల చెక్కులను బాధిత కుటుంబాల వారికి రంపచోడవరంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఎటపాక గ్రామానికి చెందిన కె. నాగేంద్ర బాబుకు రూ.93,934లు, టిపి వీడు గ్రామానికి చెందినచంద్ర పుల్లమ్మకు రూ.1,25.000లు, తోటపల్లి గ్రామానికి చెందిన వై.జయమ్మకు రూ.1,52,806లు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి మోహన్, కిలారి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా నాయకులు చలపతిరావు, పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావు, రాజవొమ్మంగి మండలం మాజీ సొసైటీ చైర్మన్ వై.నిరంజనీ దేవి, మాజీ సర్పంచ్ వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కబ్బడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

రావులపాలెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి 50వ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ పోటీలు ఆంధ్ర కబ్బడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి నాలుగు రోజులపాటు పోటీలు రావులపాలెంలో జరుగుతాయని, ఉమ్మడి జిల్లా నుండి 13 గరల్స్ జట్లు, 13 బాయ్స్ జట్లు, మొత్తం 26 జట్లు పాల్గొంటాయని కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విక్టరీ వెంకటరెడ్డి తెలిపారు. శనివారం రావులపాలెం సిఆర్‌సి లో విక్టరీ వెంకటరెడ్డి అధ్యక్షత నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి 50వ జూనియర్ ఛాంపియన్ షిప్ బాలురు బాలికల విభాగంలో కబడ్డీ పోటీలు ఆంధ్ర కబ్బడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఆర్‌సి సౌజన్యంతో రావులపాలెంలో నిర్వహిస్తున్నామని, ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్పోర్ట్స్ మినిస్టర్ ఏం.రాంప్రసాద్ రెడ్డి, కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు. భవిష్యత్‌లో కబడ్డీ మంచి ఆదరణ పొందుతుందని, తెలంగాణ ఆంధ్ర కలిపి తెలుగు టీంగా లీగ్ నిర్వహించే ఆలోచన ఉందని వారు తెలిపారు. ఈ పోటీలు లీక్ అండ్ నాకౌట్ పద్దతిలో పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందు గెలుపొందిన టీం జాతీయ స్థాయిలో హరిద్వార్‌లో జరిగే పోటీలకు టీం ను పంపడం జరుగుతుందని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.శ్రీకాంత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి కార్యదర్శి కర్రీ అశోక్ రెడ్డి, డైరెక్టర్ లు చిర్ల కనికిరెడ్డి, నల్లమిల్లి రాఘవరెడ్డి, ఆంధ్ర కబ్బడ్డీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

– నవరత్నాల లబ్ధిదారుల చేత కేక్ కటింగ్ చేయించి వారిని సన్మానించిన చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట గ్రామాలలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి కేక్ కటింగ్ నిర్వహించి దగ్గర్లో గల పీహెచ్సీలలో పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. విద్య దీవెన, ఆరోగ్యశ్రీ, రైతుభరోసా, చేయూత, అమ్మఒడి, వాహనమిత్ర లబ్ధిదారులు చేత కేక్ కటింగ్ చేయించి వారిని దుస్సాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల ప్రభుత్వంలో నవరత్నాల రూపంలో జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలు అందించారు, ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న గాని సూపర్ సిక్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మర్చిపోయారు అన్నారు. నిజం గడప దాటేలోపు అబద్ధం ఊరు చుట్టూ వస్తుంది అనే సామెతను గుర్తు చేశారు. ఇందులో నిజం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, అబద్ధం చంద్రబాబు నాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే మండలంలో అన్ని గ్రామాల్లో జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీతో సాన సతీష్‌కి ఘనస్వాగతం



– రూరల్ టిడిపి కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ)

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా కాకినాడ వస్తున్న రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబుకు రూరల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు, సోదరీమణులు ర్యాలీగా తరలివచ్చి ఘనస్వాగతం పలకాలని రూరల్ టిడిపి కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) పిలుపు నిచ్చారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కటకంశెట్టి వెంకట్ ప్రభాకర్ (బాబీ) మాట్లాడుతూ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ ఇప్పటి వరకు తెర వెనక ఉండి, నారా లోకేష్ ప్రియ మిత్రునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి సొంత గడ్డ కాకినాడకు విచ్చేస్తున్న సాన సతీష్-బాబుకు పార్టీ శ్రేణులు అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలన్నారు. తన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని, సుమారు 100 కార్లతో నాయకులు, కార్యకర్తలతో రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌కి తరలి వెళ్లి జగ్గంపేట, కత్తిపూడి, పిఠాపురం మీదుగా కాకినాడ రూరల్ తిమ్మాపురం చేరుకుంటుందని, తిమ్మాపురం నుండి సుమారు 2000 బైక్‌లతో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని పార్టీ శ్రేణులు అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ ర్యాలీ కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నాయకులు,కార్యకర్తలు, అభిమానులు క్రమశిక్షణతో జాగ్రత్తలు పాటిస్తూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాశ్ గౌడ్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కరప మాజి ఎంపిపి గుల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, కముజు నెహ్రూ, గుడాల లోవరాజు, వాసంశెట్టి సత్తిబాబు, పిల్లి వీరభద్రరావు, దాసరి దొరబాబు, కర్రి శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదులో కాకినాడ రూరల్ రికార్డ్

– 50 వేల తెదేపా సభ్యత్వాలు నమోదు

– రిఫరల్ సభ్యత్వములలో రాష్ట్రంలో 3వ స్థానం – కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 50వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. శనివారం వలసపాకలలోని తమ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మిలు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై సుమారు 38 వేలకు పైగా నూతన సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. వ్యక్తిగతంగా రిఫరల్ ఐడి ద్వారా 17వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయడం ద్వారా రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలిచామని తెలిపారు. నవంబర్ 26న ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తల కృషితో 50వేలు పూర్తి చేసుకుందని అన్నారు.

రాజ్యసభ సభ్యులుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి కాకినాడకు విచ్చేస్తున్న సాన సతీష్‌కు ఘనంగా స్వాగతం పలికెందుకు సర్పవరం ఎన్టీఆర్ కూడలి వద్ద తమ శ్రేణులతో ఏర్పాట్లు చేశామని, నియోజక వర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు జనసందోహంతో సాన సతీష్‌కు స్వాగతం పలికేందుకు తరలి రావాలని పిలుపునిచ్చారు.అనంతరం 50వేలు సభ్యత్వాలు నమోదు చేసిన సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవంలో పాల్గొన్న 'ఆదిత్య' విద్యార్థినులు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులు ది. 21-12-2024 మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవంలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీన ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించింది అని అన్నారు. ధ్యానం సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. అలాగే ధ్యానం రోగనిరోధక శక్తిని అనేక రెట్లు పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ నేడు మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వివేకానంద పార్కులో 'బ్రహ్మకుమారీస్' సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా శ్రీనివాస్, జిల్లా క్రీడాధికారి, బ్రహ్మకుమరిస్ సంఘం ప్రతినిధి 'మీరా' తదితరులు పాల్గొన్నారని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ యోగా, ధ్యానం మానసిక, శరీరక ఆరోగ్యాన్ని ప్రేరేపిస్తాయని ప్రస్తుత జీవనశైలిలో చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథక నిర్వాహణాధికారి యమ్. శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ మహోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో 21వ తేదీన అనగా శనివారంనాడు వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నితాకేలా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా॥ సుగుణ, ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్, అతిథిగా ఎపిఎస్‌పి కమాండెంట్ అధికారిణి దీపిక మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వందనబోహ్రా పాల్గొన్నారు.ఈ వార్షికోత్సవ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటూ అన్ని రంగాలలో ప్రతిభ చూపాలని, భవిష్యత్ లక్ష్యాలను సాధించడానికి పాఠశాల స్థాయి విద్య, ప్రతి విద్యార్థికి చక్కని పునాది అని తెలియచేసారు. అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిఎస్‌పి కమాండెంట్ అధికారిణి దీపిక మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాలలో నైపుణ్యతను, జీవన నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా లక్ష్య పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం అని, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల సృజనాత్మకతను, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల రథసారథి శేషారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి, అంతర్జాతీయ స్థాయిలలో వివిధ క్రీడలలో పతకాలను గెలిచిన విద్యార్థులను అభినందిస్తు, విద్యార్థులలోని క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహిస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను అభినందించారు. ప్రేక్షకులు అడిగే గణిత ప్రశ్నలకు, విద్యార్థులు సమాధానాలను చాలా వేగంగా చెప్పడం ఆహూతులను ఆకర్షించింది. పంచ భూతాలు నిపరిచయం చేస్తూ సెకండరీ విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. విచిత్ర వస్త్ర ధారణలతో, వినూత్నరీతిలో కనులవిందుగ "లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవవేడుకలు" ఆద్యంతం ప్రేక్షకులకు వినోదాన్ని పంచాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపల్ వందనబోహ్రా పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతుంది సిపిఎం మాత్రమే

– మహాసభ సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా శనివారం పెద్దాపురం పట్టణంలో మున్సిపల్ సెంటర్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, ర్యాలీ